# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 16, ఏప్రిల్ 2023 8 పేజీలు


## ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి



.. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 33



# అంతరించిపోతున్న..... అటవీ 'సంపద'

- ఉపాధికోల్పోతున్న గిరిజనులు..
- సహజమైన వీరి జీవనశైలికి అడవుల నరికివేత గొడ్డలి పెట్టు..
- ప్రకృతితో మమేకమైన వీరి జీవనం, ప్రస్తుతం పట్టణాలకు పరుగు..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

అడవుల్లో సహజ సిద్దంగా లభ్యమవుతున్న పండ్లు మొర్రి, తునికి, పాల పండ్లు, నేరేడు జీడిమామిడి, పరికిపండ్లు, ఇప్ప పువ్వుల పుట్టతేనే సేకరణ వేసవిలో గిరిజనులకు ఆదాయ వనరులు, మారుమూల అటవీ ప్రాంత ప్రజలకు వేసవి కాలం అడవుల్లో లభించే పండ్లే ప్రధాన జీవనోపాధి, అటవీ ప్రాంతాల్లో ఈ కాలంలో పలు రకాల పండ్లు లభిస్తాయి.





2వ పేజి లో

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

2లో...

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :** జిల్లాలో చేపట్టిన వంతెన నిర్మాణాలను, మన ఊరు మనబడి కార్యక్రమంలో జబాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

## మహిళలు........ అన్ని రంగాల్లోనూ ముందుండాలి

2 లో



**-మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్**

*లక్షెట్టిపేట, ప్రభాతవార్త*

శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ది చెందాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్ సూచించారు. లక్షెట్టిపేట మండలం చందారం గ్రామంలోని నిరక్షరాస్యులకు అక్షరాస్యత కేంద్రం మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు.

## సాగునీటి ప్రాజెక్టుల... పనులు పూర్తి చేయాలి

2లో...



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త

వర్షాకాలం ప్రారంభం లోగా జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పను లను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ ఛాంబర్లఓ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి జిల్లాలోని మిగిలిన సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పనులపై నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## మంచిర్యాలలో బహిరంగ సభ జరిగితే ఢిల్లీ' దద్దరిల్లింది

2లో...



- బిజేపిలో బిఆర్ఎస్‌లో వణుకు మొదలైంది
- భట్టి విక్రమార్క

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

భట్టి విక్రమార్క హాత్ సే జోడో పాదయాత్ర 31వ ర ఓజుకు చేరిన సందర్బంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 30 రోజుల పాదయాత్రలో ప్రజలు ఆయనను ఏ విధంగా స్వాగతించారో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతమైన పిప్రిలో మొదలైన పాదయాత్ర నాలుగైదు రోజులే ముగుస్తుందని ఎద్దేవా చేశారు.

# అంతరించిపోతున్న అటవీ సంపద

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** అటవీ సమీప గ్రామాల్లోని గిరిజనులు తెల్లవారుజామున అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లను సేకరించి గ్రామాల్లో విక్రయిస్తారు. పాల, మొర్రి, తునికి, పరికి, నేరేడు, జీడి మామిడి, ఇప్ప పువ్వులతో పాటు తునికాకు, చీపురు పుల్లలను సేకరిస్తారు. మారుమూల అటవీ ప్రాంత ప్రజలకు వేసవికాలం అడవుల్లో లభించే పండ్లే ప్రధాన ఉపాధి, అటవీ ప్రాంతాల్లో ఈ కాలంలో పలు రకాల పండ్లు లభిస్తాయి. సమీప గ్రామాల్లోని గిరిజనులు తెల్లవారుజామున అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లను సేకరించి గ్రామాల్లో విక్రయిస్తారు. మొర్రి, తునికి, పరికి, కరక్కాయలు, ఇప్ప పువ్వులతో పాటు తునికాకు, చీపురు పుల్లలను సేకరిస్తారు. మండు వేసవిలో సహజసిద్ధంగా లభించే అడవి పండ్లు అందరికి ఆరోగ్యాన్ని పంచుతున్నాయి. అడవులకు నిలయమైన జిల్లాలోని ఆయా మండలాల్లో అటవీప్రాంతాల్లో పలురకాల పండ్లు లభిస్తాయి. ప్రకృతి పరంగా లభ్యమయ్యే ఇలాంటి పండ్లు పట్టణ ప్రాంతాల్లో చాలా మందికి తెలియదు. అడవులు దగ్గరగా ఉన్న గ్రామీణ ప్రాంతాలు, మండల కేంద్రాల్లో మాత్రం నెల రోజుల పాటు వీటి విక్రయాలు జోరుగా సాగుతాయి. వీటిలో ఉండే పోషక విలువల గురించి తెలిసిన పల్లె జనం వీటిని కొనుగోలు చేస్తుంటారు. మనం తినే అన్ని ఆహార పదార్థాల్లో ప్రమాదకరమైన రసాయనాలను వినియోగిస్తున్న తరుణంలో ఇటీవల చాలామంది ఎలాంటి క్రిమిసంహారక రసాయనాలు వాడని ఆహార పదార్థాలను తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని వాంకిడి, కెరమెరి, ఆసిఫాబాద్, తిర్యాణి, జైనూర్, ఉట్నూర్, సిర్పూర్(టి), చింతలమానేపల్లి, పెంచికలపేట మండలాల్లో విస్తరించి ఉన్న అడవుల్లో వేసవి కాలంలో అటవీ పండ్లతో పాటు తునికాకు, చీపురు లాంటి అటవీ ఉత్పత్తులను గిరిజనులు నెలరోజుల పాటు సేకరించి ఆదాయం పొందుతారు. అటవీ ప్రాంతంలో పాలపండ్లు, మొర్రిపండ్లు, తునిక నేరేడు, మొర్రి పలుకులు(సార పప్పు), తునికి పండ్లు, ఇప్పపువ్వు విరివిగా లభ్యమవుతుంటాయి.



**- ఉపాధికోల్పోతున్న గిరిజనులు**
**-సహజమైన వీరి జీవనశైలికి అడవు నరికివేత గొడ్డలి పెట్టు**
**-ప్రకృతితో మమేకమైన వీరి జీవనం ప్రస్తుతం పట్టణాలకు పరుగు**

**-అడవే గిరిజనులకు ఉపాధి మార్గం...**

అటవీ ప్రాంతంలో లభించే పలు రకాల పండ్లు, అటవీ ఉత్పత్తులు గిరిజనులకు ఆదాయవనరులుగా ఉన్నాయి. అటవీ ప్రాంతంలో సేకరించిన వీటిని సాయంత్రం వేళ్లలో సమీప గ్రామాల్లో, మండల కేంద్రాల్లో విక్రయిసూ జీవనో పాధి పొందుతున్నారు. వేసవి కాలంలో సుమారు 45 రోజుల పాటు లభించే ఈ అటవీ ఉత్పత్తులను గిరిజనులు సేకరించి రోజుకు రూ.300నుంచి రూ.500వరకు సంపాదించు కుంటున్నారు.

**-అటవీ ఉత్పత్తుల సేకరణలో పొంచి ఉన్న ప్రమాదాలు...**

గిరిజనులు తెల్లవారు జామున 4నుంచి 4 ప్రాంతంలో గ్రామాల సమీపంలో అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లు సేకరించి క్రమంలో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. పండ్లను సేకరిస్తున్న క్రమంలో ఒక్కోసారి అడవిపందులు, ఎలుగుబంట్లు, పాముల నుంచి ప్రమాదాలు ఎదురవుతాయి. ఇలాంటి సమయంలో పలువురు గాయపడిన సంఘటనలు అనేకం పండ్లను తెంపే సమయంలో చెట్లపై నుంచి పడిపోయి గాయాలపాలవుతుంటారు.

**-అంతరిస్తున్న వివిధ రాకల పండ్లు..**

అయితే అడవులు రాను రాను అంతరించి పోతుండడంతో వివిధ రకాల పండ్లు దొరకడం లేదు. దీంతో అనేక వ్యయ ప్రయాసాలకు కోర్చి సేకరించిన స్వంతంగా ఏర్పాటు చేసుకున్న కొలమానాలతో పండ్లను చిన్న గ్లాస్‌కు రూ.15-20, వాటర్ గ్లాస్‌కు రూ.50కి విక్రయిస్తున్నారు. అయినప్పటికి కొద్ది రోజుల పాటు సహజసిద్ధంగా లభించే ఈ పండ్లతో ఆరోగ్యానికి మేలు. ఇవి తీపిదనంతో నిండి పోషక విలువలు కలిగి ఉంటాయి. ఆరోగ్యానికి మేలు జరుగుతుండడంతో జనం కొనుగోలు చేస్తున్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజనులు అడవిలో సేకరించిన పండ్లను పట్టణాలలో, బస్తీలలో, అక్కడక్కడా ప్రధాన రహదారి పై విక్రయిస్తారు. ఐతే అడవులు అంతరించి పోవడం లాభాపేక్షతో పండ్ల చెట్లను నరకడం మొదలైన కారణాలతో సహజ సిద్ధంగా విరివిగా లభించే పండ్లు నేడు అంతరించి పోతున్నాయి.

**-ఐటిడీఏ అధికారులు ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి..**

జిల్లాలో ఉన్న ఐటీడీఏ పరిధిలో వీరు అమ్ముకునేందుకు సరైన మార్కెట్ లేకపోవడంతో, వారి ఉత్పత్తులను బయట మార్కెట్లో, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల వెంబడి, అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రకృతి సిద్ధంగా లభించే పనులు మాత్రమే కాకుండా వీరు తయారు చేసిన అనేక రకాల ఉత్పత్తులను కూడా బయట అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వాటికి సరైన ధర రాక వాళ్ళ కష్టానికి సరిపడా పైకం అందడం లేదు. బయట దళారుల చేతుల్లో మోసపోవాల్సి వస్తుంది.

# మంచిర్యాలలో బహిరంగ సభ జరిగితే ఢిల్లీ దద్దరిల్లింది

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** కానీ గిరిజన బిడ్డలు నన్ను అరచేతుల్లో పెట్టుకుని చూశారు. గూడాల్లో, తండాల్లో ఎలాంటి వసతులు లేనటువంటి ప్రదేశాల్లో నిరాటకంగా పాదయాత్ర కొనసాగించడానికి సహకరించారు. వారి సహాయ సహకారాల వల్లే 30 రోజుల పాదయాత్ర దిగ్విజయంగా ముగిసి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసుకోవడానకి సహకరించిన ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ప్రేమ్‌సాగర్ రావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. ఈ పాదయాత్రలో ఎన్నో సమస్యలు నా ముందు ఉంచారు వాటనింటిని పరిష్కరించానికి అధిష్టానం కూడా పూర్తి హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా పోడు భూముల సమస్య, నీళ్ల,



నియమాకాల సమస్య, నదీ జలాల సమస్య, సింగరేణిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్క రిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వనరులు మరెక్కడా లేవని ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో వాటిని వినియో గించుకుని ఉంటే ఆదిలాబాద్ ముఖచిత్రం మారిపోయేదని కానీ సంపదను దోచుకోవడం తప్ప ప్రజా సమస్య లను పట్టించు కోవడం లేదని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన, మిషన్ భగీరథపైన సమగ్ర వచారణకు ఆదేశిస్తామని, సింగరేణిలో జరిగిన అవకతవకలపైన కూడా విచారణకు ఆదేశిస్తామన్నారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి రైతులందరికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. మేము పెట్టిన పథకాలనుంటిని నాశనం చేశారని వాటి పేర్లను మార్చి కాంట్రాక్టర్ల జేబులు నింపారని, అందిన కాడికి దండుకున్నారని తెలిపారు. కేసిఆర్ పెట్టిన స్కీంలేవి సక్సెస్ అవ్వలేదని, రాష్ట్రము ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌లో ఉంటే, ఐదు లక్షల కోట్లు అప్పులు ఎందుకు అయ్యాయని ఆయన ప్రశ్నించారు. కేసిఆర్‌కు శిక్షాసమయం ఆరంభమైందని హెచ్చరించారు.

# జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, రోడ్లు, భవనాల శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాలని అన్నారు. జిల్లాలోని జైనూర్ మండలంలో కిషన్ నాయక్ తండాల వద్ద చేపట్టిన వంతెన నిర్మాణం పనులను మే మాసాంతం వరకు పూర్తి చేయాలని, గుండి వాగు వంతెన పనులను పూర్తి చేయడంతో పాటు కరంజివాడ వంతెన సంబంధిత నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో భాగంగా జిల్లాలోని పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. ఆయా పాఠశాలలో మిగి ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రావు, రోడ్డు భవనాల శాఖ అధి కారులు, సంబంధిత శాఖ అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం ప్రారంభంలోగా సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలి

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** జిల్లాలో మిగిలి పోయిన పనులను వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, వచ్చే ఖరీఫ్‌లో సాగునీరు అందించే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. పరిపాలనా అనుమతులు పొందిన పనులను ప్రారంభించాలని, చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి చేయవలసిన పనుల వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. అడ ప్రాజెక్టు ప్రధాన కాలువ తెగిపోయిన దగ్గర పనులను పూర్తి చేయాలని, ప్రధాన్యతాపరంగా అవసరం ఉన్న పనులను ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ గుణవంత్‌రావు, ప్రభాకర్, డిప్యూటీ ఈఈలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** జిల్లాలో ఈనెల 25 నుండి మే 4వ తేదీ వరకు జరగనున్న ఓపెన్ 10వ తరగతి,ఇంటర్మీడియెట్ పరీక్షల సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితోకలిసి సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియెటన పరీక్షలను అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఓపెన్ 10వ తరగతి పరీక్ష రొకు ఆసిఫాబాద్‌లో 1, కాగజ్‌నగర్‌లో 1, ఓపెన్ ఇంటర్మీడియెట్ కొరకు ఆసిఫాబాద్‌లో 1, కాగజ్‌నగర్‌లో 2 పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, వేసవికాలం దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను దేశించారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ మందుండాలి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిరక్షరాస్యులకు ఈక్షరాలు నేర్పుతూ మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించి ఉపాధి కల్పించడం ద్వారా అక్షరాస్యత



శాతాన్ని పెంచుతూ మహిళా సాధికారత సాధించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వంద రోజుల్లో గ్రామంలోని నిరక్షరాస్యులు అక్షరాలు నేర్చి గ్రామాన్ని 100శాతం అక్షరాస్యత శాతం కలిగిన గ్రామంగా నేరు తెవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వయోజన విద్య శాఖ ఇంచార్జ్ అధికారి ఏ.పురుషోత్తం నాయక్, ఆసిఫాబాద్ జిల్లా వయోజన విద్య ఇంచార్జ్ రమేష్ రెడ్డి, లక్షెట్టిపేట మండల పరిషత్ అధ్యక్షులు అన్నం మంగ, పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్, మండల విద్యాదికారి రవీందర్, జెడ్‌పిటిసి సత్తయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరనాథ్, ఉపాధ్యాయ, ఉపాధ్యానీయులు, విద్యార్థులు, గ్రామ సర్పంచ్ జయంత్, గ్రామ పెద్దలు అన్నం చిన్నయ్య, హనుమండ్ల వేణు, జిల్లా వయోజన విద్యా డిఆర్పీలు కందుల తిరుపతి, రెడ్డి మల్ల ప్రకాశ్, కె.అశోక్ రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**ముధోల్, ప్రభాతవార్త :**

బాసర పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ ఈవో విజయరామారావు అన్నారు. శనివారం బాసరలోనఇ గోదావరి నదీతీరంలో ఉన్న ఘాట్లను ఆలయ ఈవో విజయరామారావు ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు. నదిలో పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను




పరిశీలించారు. ఘాట్లపై చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. నదిలో పుణ్య స్నానాలకు ఇబ్బందులు తలెత్తితే ప్రత్యేకంగా నీటి శెవర్లనఉ ఏర్పాటుచేస్తామని తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని నదీ తీరం వద్ద తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా దివిస్ కంపెనీ వారిచే వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేయడం జరిగిందని పేర్కొన్నారు. వీరివెంట ఆలయ ఏఈవో సుదర్శన్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ అరవింద్‌ను కలిసిన రామారావు పటేల్

**ముధోల్, ప్రభాతవార్త :**





ఇటీవల కాంగ్రెస్ పార్టీని వీడి భాజాపాలో చేరిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ముధోల్ అసెంబ్లీ సీనియర్ నాయకులు రామారావు పటేల్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రామారావు పటేల్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధిపై పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, చందు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజాసింగ్ జన్మదిన వేడుకలు

**ముధోల్, ప్రభాతవార్త :**



బాసర మండల కేంద్రంలో శనివారం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో అర్చకులచే అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మహేశ్వర్‌రెడ్డికి స్వాగతం పలికిన సోన్ మండల నాయకులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఢిల్లీలో బీజేపీ రాష్ట్ర నేతల సమక్షంలో బీజేపీలో చేరిన మహేశ్వర్‌రెడ్డి తిరిగి హైదరాబాద్ శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు వచ్చిన సందర్భంగా నిర్మల్ నియోజకవర్గంలోని సోన్ మండల బీజేపీ నాయకులు మార గంగారెడ్డి, సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, హైమద్, గడ్డం నర్సయ్య తదితరులు ఉన్నారు.

## ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

సమాజంలో ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ముధోల్ తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్ అన్నారు. మండలంలోని పొట్‌పెల్లి గ్రామంలో శనివారం మండలస్థాయి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపులు అన్నిరంగాలలో రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. పొట్‌పెల్లి, పిప్రి గ్రామాల మున్నూరుకాపు సంఘ సభ్యులు తమ దృష్టికి సమస్యలు తెచ్చారని, వాటికి తనవంతు సాయశక్తుల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. కమ్యూనిటి భవనాల నిర్మాణం కొరకు 15 గ్రామాలలో కమ్యూనిటి భవన నిర్మాణ నిధులు ఎమ్మెల్యే సహకారంతో ఇచ్చామని మిగతా గ్రామాలకు కూడా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సహకారంతో ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు భోజన్న, మండల ఉపాధ్యక్షులు దేవన్న, మీడియా కన్వీనర్ దడిగ భోజన్న, ఆయా గ్రామాల గ్రామ సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులు, వర్షానికి లేచిపడిన రేకులు

**సారంగాపూర్, ప్రభాతవార్త**



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షానికి పలువురి ఇండ్ల పైకప్పు రేకులు, పూరిగుడిసెల పైకప్పు గాలికి లేచిపడిపోయి పనికి రాకుండా పోయాయి. దీంతో బాధిత నిరుపేద కుటుంబ సభ్యులను ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని షేక్ తబస్సు, షబ్బీర్, దొడ సుశీల, బాధితులు కోరారు.

## బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్‌రావును కలిసిన నిర్మల్ బిజెపి నాయకులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కడ్తాల్ గ్రామంలో భారత్ దర్శన్ యాత్ర ఉజ్జయిని మహంకాళి వెళ్తున్న బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్‌రావును నిర్మల్ బిజెపి నాయకులు శనివారం రోజు కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, జడ్పిటిసి బుక్య జానుబాయి, బిజెపి దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, జిల్లా సీనియర్ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేంధర్, నాయకులు మ్యాక ప్రేమ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్, జిల్లా నాయకఉలు సుంకరి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## రబీంద్ర ప్లే స్కూల్‌లో ప్రపంచ కళా దినోత్సవం

**ముధోల్, ప్రభాతవార్త :**




ముధోల్ మండల కేంద్రంలోని రబీంద్రా ప్లే స్కేల్‌లో శనివారం ప్రపంచ కళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సృజనాత్మకత, సాంస్కృతిక వైవిద్యాన్ని పెంపొందించేందుకు విద్యార్థుల ద్వారా చిత్రాలు వేయించారు. చిత్రాలకు రంగులు వేసి పాఠశాలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ మానవునిలో ఉన్న సృజనాత్మకత, ఆవిష్కరణలు సాంస్కృతిక వైవిద్యం వెలికితీయడానికి కళా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. యునెస్కో భాగస్వామ్యంతో పనిచేస్తున్న ఎన్జీవో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఆర్ట్స్ శనివారం రోజు ప్రకటించిందని తెలిపారు. ప్రపంచ కళాదినోత్సవం ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. మోనాలిసా యోన్సీగా ప్రసిద్ధి చెందిన లియోనార్డ్ డావిన్స్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఏప్రిల్ 15వ తేదిని ఎంపికచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేంధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## దళిత రైతుభూమిని లాక్కున్న విడిసిపై చర్యలు తీసుకోవాలి

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**



లోకేశ్వరం మండల దళిత రైతు కొబ్బనోళ్ల గంగన్నకు సంబంధించిన భూమిని కనకాపూర్ గ్రామ విడిసి, సర్పంచ్ లాక్కురని, వీడిసి,సర్పంచ్‌పై అట్రాసిటి కేసు నమోదుచేయాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కట్ల రాజన్న అన్నారు. దళిత రైతు కొబ్బనోళ్ల గంగన్న కుటుంబ సభ్యులతో కలిసి గత 20 రోజులుగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా టెంట్ వేసుకుని ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ నిరవధిక ధర్నాకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కట్ల రాజన్న మాట్లాడుతూ ఇన్ని రోజులుగా వారు ఆందోళన చేస్తున్నా అధికారులు, కలెక్టర్ స్పందించకపోవడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కట్ల లక్ష్మి, ఐఎఫ్‌టియు నాయకులు ఎస్.గంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌డి మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

**నిర్మల్, ప్రభాతవార్త :**




ఏప్రిల్ 14వ తేది నుంచి ఏప్రిల్ 20వ తేది వరకు వారోత్సవాలు జరుగుతాయని అగ్నిమాపక అధికారి ఎస్‌ఎఫ్‌ఓ జైత్రం తెలియజేశారు. ఈ అగ్నిమాపక వారోత్సవాలు 1944వ సంవత్సరంలో ముంబైలో జరిగిన సంఘటనలో 60 మంది అగ్నిమాపక సిబ్బంది బలికావడం జరిగింది. అయితే వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ అగ్నిమాపక శాఖ వారోత్సవాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి ఎస్‌ఎఫ్‌ఓ జైత్రం మాట్లాడుతూ ఇది వేసవికాలంలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, అగ్ని ప్రమాదాలు జరుగకుండా ఉండడానికి వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, గ్యాస్ లీక్ జరిగితే గాయపడకుండా రెగ్యులేటర్ వ్యాల్యూ ఆఫ్‌చేయండి ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయవద్దు దేవుని దగ్గర దీపాలు, అగరబత్తిలు ఆర్పివేయండి, గాలి వెలుతురు వచ్చే విధంగా కిటికి, దర్వాజలను తెరవంటి ఇటువంటి పలు జాగ్రత్తలుతీసుకోవడం వలన అగ్ని ప్రమాదాలు జరుగవని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్(మంచిర్యాల చౌరస్తా)పై తగు ప్రదర్శనలు చేసి ప్రజలను అబ్బురపరిచారు. ఈ సందర్భంగా తగు జాగ్రత్తలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు జైత్రం ఎస్‌ఎఫ్‌ఓ, లీడింగ్ ఫైర్‌మాన్ అశోక్ శ్రీనివాస్, డిఓపి హుస్సేన్ రమేష్, ఎఫ్‌ఎం నవీన్‌కుమార్, శేఖర్, అజయ్‌కుమార్, రాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో రంజాన్ తోఫా దుస్తుల పంపిణీ

**ముధోల్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా అందజేసిన దుస్తువులు బాసర మండల కేంద్రంలోని శారదనగర్‌లో సర్పంచ్ లక్ష్మణ్‌రావు శనివారం పంపిణీ చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా పిలువబడే రంజాన్ పండుగనఉ ప్రతీ ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు నూకం రామారావు, బలగం దేవెంధర్, సుధాకర్, నర్సింగ్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు సయ్యిద్ అలీ, మాజీ ఉప సర్పంచ్‌లు ఖలీల్, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి నియోజకవర్గంలో సీపీఐ ప్రజాపోరు యాత్ర

**-ప్రజా పోరుయాత్ర విజయవంతం చేయాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ఈ నెల 18 నుండి బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని తాండూర్ ఐబిలో ప్రజాపోరు యాత్ర జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కమిటి సభ్యుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. శనివారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ప్రజాపోరు యాత్రపై నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఈ యాత్ర ఇప్పటికే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కత్తలో ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ నెల 18న సాయంత్రం 4గంటలకు తాండూర్ ఐబిలో ప్రజాపోరు యాత్రను సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ యాత్ర విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీతారామయ్య సూచించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేట్ పరం చేసి వాటిని ఆదాని, అంబానిలకు కట్ట బెడుతూన్నారని సీతారామయ్య తెలిపారు. ఈ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయడం కోసమే సీపీఐ ప్రజాపోరు యాత్ర చేపట్టిందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేని శంకర్ మాట్లాడారు. ఈ ప్రజా పోరు యాత్ర తాండూర్ నుంచి భీమిని, కన్నెపల్లి, బెల్లంపల్లి రూరల్ మీదుగా, వేమనపల్లికి చేరుకుని నెన్నెల మీదుగా బెల్లంపల్లి పట్టణానికి చేరుకొని మే 17న చేరుకుని ఇక్కడ ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ భారీ నుంచి కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలు సంఘటితం కావాలని ఆమన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య, సీపీఐ జిల్లా సెక్రటరీ దాసరి శ్రీధర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగుండా చంద్ర మాణిక్యం, రాష్ట్ర సమితి సభ్యుడు మిట్టపల్లి వెంకట స్వామి, జిల్లా సమితి సభ్యుడు దాగం మల్లేష్, నాయకలు దాసరి తిరుపతి గౌడ్, రత్నం రాజంతదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో స్టూడెంట్ సెమినార్

**-పత్ర సమర్పణలు చేసిన బీఏ విద్యార్థులు-పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున స్టూడెంట్స్ సెమినార్ నిర్వహించారు. కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. "గ్రీకు తత్వం–ప్లేటో" అనే అంశంపై నిర్వహించిన ఈ సెమినార్లో ఆర్ట్స్ విభాగానికి చెందిన బీఏ విద్యార్థులు భాగస్వాములు అయ్యారు. గ్రీకు తత్వానికి సంబంధించి ప్లేటో ప్రతిపాదించిన విశేషాలను ఈ సెమినార్లో విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు కూనరాజుల సమ్మక్క నేతృత్వం వహించారని కళాశాల ప్రిన్సిపాల్ మేకల గోపాల్ తెలియజేశారు.

# రంజాన్ కానుకలు పంపిణీ

హాజీపూర్, ప్రభాతవార్త



హాజీపూర్ ఎంపిడీవో కార్యాలయంలో ముస్లింలకు ఎమ్మెల్యే దివాకర్ రావు రంజాన్ కానులను పంపిణీ చేశారు. హాజీపూర్ ఎంపిడివో కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే దివాకర్ రావు స్థానిక నాయకులతో కలిసి రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీల్లో 60 మందికి రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకునే నేత సీఎం కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాన రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రంజాన్ పండగను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. రంజాన్‌తో పాటు క్రిస్మస్, బతుకమ్మ పండగలకు ప్రభుత్వం తరుపున కానుకలను అందజేస్తున్న కేసిఆర్ కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత శ్రీనివాస్, తహసిల్దార్ జాడి రాజలింగం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాధవరపు జీవన్ రావు, మైనార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్లా, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, జెడ్పీ కో అప్షన్ నయీం పాషా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒడ్డె శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు కోటే సత్తయ్య, మల్రాజ్ రామారావు, సందేల వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు మంచాల శ్రీనివాస్, అనే మల్లేష్, కొట్టే మహేందర్, ఎంపీటీసీలు జాడి వెంకటేష్, నాయకులు మాల్రాజ్ సునీల్ రావు, అసాది సుధాకర్, మట్టపల్లి సత్యనారాయణ రావు, బేర పోచయ్య, కూడక సత్యం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మైనార్టీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇళ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**-నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీడర్ మద్దెల శ్రీనివాస్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త





బెల్లంపల్లి పట్టణంలోని టకారి నగర్‌లో గల ప్రభుత్వ భూమిలో కొందరు తాము ఎన్నో ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని చెప్పి మున్సిపాలిటీ వారిని మభ్యపెట్టి ఇంటి నెంబర్లను కేటాయించుకుంటున్నారు. అయితే కొన్ని ఇండ్ల నిర్మాణాలకు ఇప్పటివరకు ఎలాంటి ఇంటి నెంబర్లను కేటాయించలేదు, మరో ఇంటి నిర్మాణానికి కూడా మున్సిపల్ ఆఫీస్ నుండి ఎలాంటి అనుమతులు లేదు, అయినా ఇంటి నిర్మాణాలను చేపడుతున్నారు. ఇట్టి ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలను చేపడుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇట్టి ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణాలను చేపడుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ రోజు నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లిడర్ అండ్ బెల్లంపల్లి అసెంబ్లి ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్ ఈ రోజు బెల్లంపల్లి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, బెల్లంపల్లి ఎమ్మార్వోలకు వినతి పత్రి ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా బెల్లంపల్లిలో గల ప్రభుత్వ భూమిని కాపాడాలిసిందిగా విన్నవించుకుంటున్నాం లేని పక్షంలో నేషనల్‌లిస్ట్ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున బెల్లంపల్లిలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వ భూమి కాపాడవలసిందిగా విన్నవిస్తున్నామని అన్నారు.




# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

నస్పూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతుందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. నస్పూర్ పట్టణంలోని సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసిఆర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పింస్తుందని చెప్పారు. బతుకమ్మ పండుగకి ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు రంజాన్, క్రిస్మస్ పండగలకు దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లయ్య, మహేష్, టిబిజికెఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అహ్మద్, భీమయ్య, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి వాసి సునార్కర్ రాంబాబుకు దళిత రత్న అవార్డు

**-అవార్డు ప్రధానం చేసిన కొప్పుల ఈశ్వర్**

మందమర్రి టౌన్, ప్రభాతవార్త



హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఈ నెల 14న నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సావాలలో మందమర్రికి చెందిన నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా ఇం చార్జి సునార్కర్ రాంబాబుకు దళిత రత్న అవార్డు తీసెకోవడం జరిగింది. ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,అంబేద్కర్ ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ దుర్గం రాజేష్‌లె సునార్కర్ రాంబాబును శాలువాతో సన్మానించి సునార్కర్ రాంబాబుకు అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ దళితులకు అందిస్తున్న సేవలకు, జరుగుతున్న అన్యాయలపై చేస్తున్న పోరాటాలకు, నృత్య, కళా రంగంలో రాణిస్తు ఉత్సవ కమిటీ, ప్రభుత్వం గుర్తించి నాకు దళిత రత్న అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని నా సేవలు గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు,ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ఉత్సవ కమిటీ సభ్యులకు కృతజ్ఞులు తెలియజేశారు.

# బావిలో దూకి యువకుడి ఆత్మహత్య

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట పట్టణంలో గాంధీనగర్‌కు చెందిన రాచర్ల అజయ్ 40అనే యువకుడు బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అజయ్ తనకు పెళ్లి చేయమని తల్లిదండ్రులను ఎన్నిసార్లు కోరిన పెళ్లి సంబధాలు రాకపోవడంతో తల్లిదండ్రులతో గొడవ పడేవాడు అన్నారు. 40 సంవత్సరాల వయస్సు వచ్చిందని పెళ్లి కాకపోవడంతో తోటి స్నేహితులు మాటలనడంతో మనస్థాపానికి గురయాంయడు. తనకు పెళ్లి కాదని మనస్థాపం చెంది మద్యానికి అలవాటు పడ్డాడు. గత రెండు రోజుల క్రితం మద్యం తాగి మద్యం మత్తులో అంకతివాడలో గలా వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండు రోజులుగా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు వాళ్ల బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకి దొరకలేదు. శనివారం అజయ్ శవం బావిలో కనిపించడంతోతన తండ్రి చిలకయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జిల్లా సబ్‌జైల్‌ను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**
ఖైదీలకు చట్టాలపై అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా సబ్‌జైల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందించే వంటలను, వంట సామాగ్రిని




పరిశీలించారు. అనంతరం జైలు ఆవరణలో ఖైదీల కోసం న్యాయం విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఏమైనా భూతగాదాలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి తగు న్యాయం కోరాలని ఖైదీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నరహరి, జైలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్ర సమీపంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఆదివారం నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ప్రవేశ కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. 6వ తరగతిలో ప్రవేశ కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతిలో ప్రవేశం కోసం మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆసిఫాబాద్ మండలంలో 5 పరీక్ష కేంద్రాలు, సిర్పూర్ యులో 1 పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో 17 మంది హాజరు కాగా వారిలో 10 మందికి శస్త్ర చికిత్స అవసరమని ఈ సందర్భంగా లయన్ డాక్టర్ కొత్తపల్లి అని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ శనివారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ గోపి



పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణ కోరుతూ కార్యదర్శుల సమ్మె నోటీసులు

**బెజ్జూర్,ప్రభాతవార్త :**
బెజ్జూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని గ్రామ కార్యదర్శులు క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ ఎంపీడీఓ మాధవి, ఎంపీఓ రమేష్‌రెడ్డికి సమ్మె నోటీసులను అందించారు. ఈ సందర్భంగా తమను నియమించినప్పటి నుండి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధించిన ప్రొబేషనరీ పీరియడ్ పూర్తయినప్పటికి



తమను క్రమబద్దీకరణ చేయడం లేదని వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తమను క్రమబద్ధీకరణ చేయాలని లేనట్లయితే టీపీఎస్ఎఫ్ రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఈనెల 28వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష/డు తలండి రాములు, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహించవద్దు

**కెరమెరి,ప్రభాతవార్త :**



మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీపీ పెందోర్ మోతిరాం అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో లేవనెత్తిన



సమస్యలు పరిష్కరమైన అంశాలపై ఆయా శాఖల అధికారులు నివేదిక సమర్పించారు. మండలంలోని అభివృద్ధి పనులను వేగవంతంగా సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని తెఇలపారు. అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేస్తేనే మండల అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. మండలంలోని కొన్ని గ్రామాలో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు లేవని ఐసీడీఎస్ అధికారులు సభ దృష్టికి తీసుకె రాగా జిల్లా అధికారులకు నివేదికను అందిస్తామని ఎంపిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సెడ్మాకి దుర్పతాబాయి, ఎంపీడీవో సత్యనారాయణగౌడ్, ఎంపీవో సుదర్శన్, వైద్యాధికారి వెంకటేష్, వాంకిడి సీడీపీవో రెబెక, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కుమ్రం నాణేశ్వర్, సూపరింటిండెంట్ సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణతో పాటు పంచాయతీ , ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# రక్తహీనతతో విద్యార్థిని మృతి

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండలంలోని కాగజ్‌నగర్ గురుకుల బాలికల పాఠశాలలో ఎస్. శ్రీవాణి, 9వ తరగతి విద్యార్థి మృతి చెందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సంగీత తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం రోజున జ్వరం రావడంతో అనారోగ్యంతో ఉండడంతో సిర్పూర్(టి) ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. శనివారం రోజున పరీక్ష రాస్తుండగా అస్వస్థతకు గురి కావడంతో హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించిన అనంతరం రక్త పరీక్షలు జరపగా విద్యార్థికి రక్తహీనత ఉండడంతో తెలిపారు. మెరుగైన చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్ తరలించారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందినట్లు వైద్యులు తెలిపినట్లు ప్రిన్సిపల్ సంగీత తెలిపారు. ఎస్ఐ దీకొండ రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మంత్రి చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న కుంబాల రాజేష్

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ రవీంద్రభారతిలో దళిత రత్న అవార్డులు ప్రధానం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న దళిత రత్న అవార్డును బెల్లంపల్లికి చెందిన కుంబాల రాజేష్‌కు తెలంగణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. దళిత రత్న అవార్డు అందుకున్న కుంబాల రాజేష్ మాట్లాడతూ ఈ అవార్డు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావాడానికి కృషి చేసిన తెలంగాణ మాల మహానడు రాష్ట్ర అధ్యక్షులు బుర్ల వెంకటేశ్వరరావు, మాల మహానాడు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిచజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధమ్మ రాజశేఖర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు, నాయకులు నర్సింగ్ రావ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న హుండీ ఆదాయం రూ. 1 కోటి 46 లక్షలు

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా కోటి 46 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 18 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీలను ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో లెక్కింపు జరిపారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా 1 కోటి 46 లక్షలు 94 వేల 33 రూపాయలు, బంగారం 550 గ్రాములు, వెండి 13 కిలోల 100 గ్రాములు ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# పింఛన్ కోసం తిప్పలు.. పట్టించుకోని అధికారులు

నేరడిగొండ, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని న్యూ హనుమాన్ కాలనీకి చెందిన కత్తూరి లక్ష్మి భర్త పేరు ఎల్లయ్య. 2021 సంవత్సరంలో పొలానికి వెళ్లిన కత్తూరి ఎల్లయ్య అనుకోకుండా హఠాత్తుగా మరణించారు. వీరికి ఒక కుమారుడు శ్రీను. కొడుకుకు ఒక పాప, ఒక బాబు పుట్టారు. శ్రీను తండ్రి చనిపోక ముందే శ్రీను భార్య చనిపోయారు. అప్పటి నుంచి మానసిక పరిస్థితి బాగుండేది కాదు. శ్రీను యొక్క తండ్రి ఎల్లయ్య ఇంటి మంచి చెడులు చూసుకునే వారు. ఎల్లయ్య కత్తూరి 2021లో మరణించాక ఆమెకు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయింది. కుటుంబ భారం కత్తూరి లక్ష్మిపైన పడింది. కూలినాలి చేసి నెట్టుకొస్తుంది. ఆమె భర్త చనిపోయిన తర్వాత పింఛన్‌కు దరఖాస్తు చేసుకుంది. కానీ ఇప్పటికీ సంవత్సరం అవుతున్నా పింఛన్ రావడం లేదు. వీరికి సొంత జిల్లా కూడా లేక పోవడంతో పిల్లలకు చదువు కోసం ఇంటినీ నడుపడం కోసం. అంతేకాకుండా ఇల్లు అద్దెకు ఉంటే అద్దె కడుతూ కూలీమీద జీవితాన్ని నడిపిస్తున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కత్తూరి లక్ష్మికి పింఛన్ ఇప్పించాలని కోరుతున్నారు.

# ఘనంగా విషు పూజ మహోత్సవం

-పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
పట్టణంలోని రవీంద్రనగర్‌లో గల శ్రీ హరిహర ధర్మ క్షేత్రంలో ఆలయంతోపాటు చాందాలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం విషు పూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక హారతులు, పూజ కార్యక్రమాలను చేపట్టారు. సూర్యుడు ఆశ్విని నక్షత్రంలోకి ప్రవేశించే రోజున విషు మహోత్సవ కార్యక్రమాన్ని చేపడతారు. విషు మహోత్సవం పూజ కార్యక్రమాల్లో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈనేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పూజాది కార్యక్రమాల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్య క్రమంలో పాలు పంచుకున్నారు. శ్రీదామోదర



గురు స్వామి, గణేష్ స్వామి, సూర్యకాంత్ స్వామి, డీఈ తిరుపతి, నాయకులు సాయిని రవికుమార్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్లం శస్త్రచికిత్సలు విజయవంతం

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14మందికి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ ఆధ వ్యర్యంలో ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సలను చేయించారు. శనివారం వారిని క్షేమంగా మంథనికి తీసుకవచ్చి వారి గ్రామాలకు పంపించారు. ఆపరేషన్లు చేయించుకున్నవారిని మంథని నుండి వీరిని కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటిశుక్ల శస్త్ర చికిత్సలు చేయించటంతో పాటు వారికి ఉచితంగా రవాణా,బోజన వసతి కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని విజన్ ఐ కేర్ రాయల్ అప్టికల్ ్స నిర్వాహకులు లయన్ గౌస్ హుస్సేన్, శంషీర్ పాల్గొన్నారు.

## తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు పాలకుర్తి జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి పోచం దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన వారి ప్రమాణ స్వీకార మహోత్సవంలో జడ్పిటిసి కందుల సంధ్యారాణి పోచం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు పాలకుర్తి జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి పోచం దంపతులు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న కాంపెల్లి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 14న ఇచ్చే దళిత రత్న అవార్డుకు ఎంపికై అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో శనివారం తెలంగాణ మహనీయుల జయంత్యుత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్ మేడిపాపయ్య, వర్కింగ్ చైర్మన్ శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య చేతుల మీదుగా కాంపల్లి సతీష్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. కాంపల్లి సతీష్ దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషికి, మహనీయుల పేద మీదు చేస్తున్న సేవా కార్యక్రమాలకు, సమస్యల పరిష్కారంలో ప్రజలను చైతన్య పరచడం పట్ల వారి సేవలను గుర్తిస్తూ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, జయంత్యుత్సవాల కమిటీ నాయకులు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసి, అందజేయడం తనకు మరింత ఉత్సవాన్ని తెచ్చిందని అన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, సహకరించిన మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, అంబేద్కర్ సంగం నాయకులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, కొంకటి లచ్చన్న, మైస రాజేష్, లంక సదయ్యతోపాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అంబేడ్కర్ విగ్రహాన్ని బహుకరించిన జడ్పీచైర్మన్

మంథని - ప్రభాతవార్త



హైదరాబాద్ నడిబొడ్డున ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భారతరత్న బిఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని అవిష్కరణలో కీలక పాత్ర పోషించిన సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను శనివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో కలసి అంబేడ్కర్ విగ్రహాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆకాశమే హద్దుగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంతో కృషిచేశారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ఘనంగా ఎంపీపీ పెండ్లి రోజు వేడుకలు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలంలోని ఘన్పూర్ గ్రామంలో ఎంపీపీ పంద్రా జైవంతురావు దంపతుల పెండ్లి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దంపతులతో కేక్ కట్ చేయించి వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ సాలేవాడ కె ఉట్నూర్ పట్టణ అధ్యక్షులు సతీష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అగ్నిమాపక శాఖ విన్యాసాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌక్ వద్ద అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఆశాఖ సిబ్బంది నీటితో విన్యాసాలు చేపట్టారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే మంటను ఆర్పడానికి అవలంభించే పద్ధతులను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి కేశవులు, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో హిందూ సంఘాల ఆందోళన

నేరడిగొండ,ప్రభాతవార్త:
ఆదిలాబాద్ పట్టణంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ర్యాలీలో కొంత మంది అల్లరిమూకలు ఛత్రపతి శివాజీ వమారాజ్ జెండాను లాక్కొని ఆ హిందూ యువకునిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసిస్తూ శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రి ఎదుట హిందూ సంఘాల నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి, నేరడిగొండ భజరంగ్ దళ్ అధ్యక్షులు పేరుమండ్ల సురేష్ పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన న్యాయమూర్తి

మంథని - ప్రభాతవార్త



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరిం చుకుని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించి వ్యాస రచనపోటీల్లో విజేతలకు శనివారం మంథని కోర్టులో న్యాయవిజ్ఞా న సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి భారతి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రజలందరికి సమాన హక్కులు, బాద్యతలు కలి ్పంచారని వీటిన ఉపయోగించుకుని సమాజజంలో అసమానతలను రూపు మాపాలని అన్నారు. బార్అసోషియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలోని అంశాలను ప్రజలు తెలుసుకొని విజ్ఞా న వంతులు కావాలని అంబేడ్కర్ కుల రహిత సమాజం కోసం కృషిచేశాడని ఆయన అన్నారు. ఈ కార క్రమంలో న్యాయవాదులు సదన్‌కుమార్, శశిభూషణ్‌కాచే తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన మండలంలోని గంగారం గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం గంగారం గ్రామానికి చెందిన రైతు చల్లా సమ్మిరెడ్డి,అతనికి గతంలో అప్పులు కాగా ఉన్న ఐదు ఎకరాల భూమిని అమ్ముకున్నాడు. అదే గ్రామానికి చెందిన ఒక రైతు వద్ద ఎకరం భూమి తీసుకొని వరి పంట వేశాడు. సీడ్ వరి పంట వేయగా పంట సరిగా లేకపోవడంతో ఐదు ఎకరాలు అమ్మిన పూర్తిగా అప్పులు తీరక తిరిగి అప్పులు చేసి కౌలుకు తీసుకొని సీడ్ వరి పంట వేసిన సరిగా లేకపోవడంతో చేసిన అప్పులు తీరవని తీవ్ర మనస్థాపానికి గురై తన పంట చేనులోనే పురుగుల తగడు.అతి గమనించిన తోటి రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,పురుగుల మందు తాగిన సమ్మిరెడ్డిని కల్వశ్రీరాంపూర్



ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స జరిపించి,వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య నరోజన, కుమారుడు, కూతురు ఉన్నారు. ఎస్సై రాజవర్ధన్ మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శిల సమ్మె నోటీస్

**కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో రామ్మోహన్ చారికి సమ్మె నోటీసు అందజేశారు. ఉద్యోగంలో చేరి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ప్రభుత్వం రెగ్యులర్ చేయకపోవడంపై ఎంపీడీవోకు సమ్మె నోటీసిస్తున్న గ్రామ కార్యదర్శులు తెలిపారు.రాష్ట్ర పంచాయతీ కార్యదర్శిల సంఘం పిలుపు సమ్మె చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఆలయానికి విరాళం అందజేసిన దాతలు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణమునకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా లింగ సముద్రం మండలానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేష్ (మేస్త్రీ)-వాణిల సంతానం లక్ష్మీచైత్ర,చందన,ధరణిల కుటుంబం వ్యాపార రీత్యా కొడిమ్యాల 8 సంవత్సరాల క్రితం వచ్చి స్థిరపడినారు.వీరు ఆలయ నిర్మాణానికి శాశ్వత చందాదారులుగా రూ.25 వేలు విరాళంగా అందజేశారు.దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ ఆశీర్వదించి స్వామివారి మంగళ శాసనములు అందజేసినారు.ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరఫున,ఆలయ కమిటీ తరపున,భక్తుల తెలియజేయడం జరిగింది.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**వెల్గటూర్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజారాంపల్లి సమీపంలో శుక్రవారం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పంచర్ అయి ఉన్న ఆటోను పరిశీలించగా పిడిఎస్ బియ్యం ఉండడంతో అట్టి ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా రాజారాంపల్లికు చెందిన చింతల శ్రీనివాస్‌కు చెందినదిగా తెలిసింది.అందులో దాదాపు 10 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని మేమే చేశామని చెప్పుకోవడాన్ని ఖండిస్తున్నాము

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఏప్రిల్ 14న శుక్రవారం ధూళికట్ట గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని సర్పంచి మేమే చేసినట్లు చెప్పుకోవడాన్ని ఖండిస్తున్నామని ధూళికట్ట డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. శనివారం విలేకరితో మాట్లాడుతూ అంబేద్కర్ యూత్ సభ్యులు చందాలు వేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని గ్రామానికి ప్రథమ పౌరురాలుగా జయంతి కార్యక్రమానికి ఆహ్వానం చేశామే తప్ప విజయవంతనికి సర్పంచికి ఏ సంబంధం లేదని మేమే చేసినట్లు చెప్పుకోవడానికి ఖండిస్తున్నామన్నారు.

## పద్మశిలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆడేపు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ పద్మశాలి సంఘం గ్రామశాఖ ఎన్నికలను ఎలిగేడు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మామిడాల రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గౌరవాధ్యక్షుడుగా ఆడెపు కనయ్య,గ్రామశాఖ అధ్యక్షుడిగా ఆడెపు కుమార్,ఉపాధ్యక్షుడిగా ఆడెపు రమేష్,ప్రధాన కార్యదర్శిగా పోలు రాజేశం,సహాయ కార్యదర్శిగా అడిగొప్పుల మల్లేశం,కోశాధికారిగా అడిగొప్పుల చిరంజీవి,కార్యవర్గ సభ్యులుగా బూర్ల మార్కండేయ వేముల కనకయ్య,ఆడేపు మహేష్,కొండ రవి,ఆడేపు వెంకటేశం,వద్నాల శ్రీనివాసులు ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన చింధు కులస్తులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**




జగిత్యాల పట్టణానికి చెందిన చిందు కులానికి చెందిన యక్షగాన కళాకారులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి దళితులతో అత్యంత వెనుకబడిన చిందు కులస్తులకు ఎలాంటి జీవనోపాధి లేదని,అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వ పథకాలలో న్యాయం చేయాలని,సంఘ భవనానికి నిధులు కేటాయించాలని,డబుల్ బెడ్ రూం ఇండ్లలో అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలే శంకర్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు,చిందు కుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష విరాళం

**వేములవాడ,ప్రభాతవార్త :**

వేములవాడ రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు మహారాష్ట్రలోని నాసిక్ మున్సిపల్ కమిషనర్ చంద్రకాంత్ గూడేవార్ లక్ష విరాళంగా అందజేశారు.



శనివారం కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న అనంతరం రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు తాను చైర్మన్‌గా వ్యవహరిస్తున్న పారిజాత్ ఆఫీసర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సీవుడ్ ముంబాయ్ పేర 1 లక్ష 1 వేయి, 116 రూపాయల చెక్కును పిఆర్‌వో ఉపాధ్యాయుల చంద్రశేఖర్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములుకు అందజేశారు.

## ఈ నెల 21 నుండి 5 రోజుల పాటు శంకర జయంతి ఉత్సవాలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో ఈ నెల 21 నుండి ఐదు రోజుల పాటు శ్రీశ్రీశ్రీ సద్గురు శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శంకరాచార్యుల వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం, శంకర భాష్యము, శ్రీబ్రహ్మసూత్ర భాష్యము, శంకర విజయ పురాణ పారాయణం, సాయంత్రం ప్రవచనం, ఉపదేశ సహస్ర గీతాభాష్య పారాయణం, శంకరాచార్య సహస్రనామ పారాయణం, శివగీత శివసహస్ర నామ పారాయణం నిర్వహిస్తారు. చివరి రోజు 25 వతేదీ మంగళవారం నాడు సాయంత్రం సదస్యం, వసంతమాధవ పూజ నిర్వహిస్తారని తెలిపారు.

## చందుర్తిలో పోలీసుల వాహనాల తనిఖీ

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నెంబర్ ట్యాంపరింగ్ చేసినట్లయితే కఠినంగా శిక్షిస్తామన్నారు. నెంబర్ ప్లేట్‌లేని వాహనాలకు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు.

## కిషన్‌రావుపేటలో చిరుతల రామాయణ ప్రదర్శన

**వెల్గటూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో సోమవారం నుండి 4 రోజుల పాటు సంపూర్ణ చిరుతల రామాయణ ప్రదర్శన నిర్వహిస్తున్నారు.గురువులు బొమ్మరవేని రాజేశం ఆధ్వర్యంలో పాత్రదారులు సుమారు నెల రోజుల పాటుగా శిక్షణ పొందారు.రామాయణ ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీరామాంజనేయ భక్త మండలి వారు తెలిపారు.ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రానికి అనుమతివ్వాలని ఎమ్మెల్యేను కలిసిన అంతర్గాం గ్రామస్తులు

**జగిత్యాల,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామానికి చెందిన శ్రీ మంజూనాథ గ్రామైక్య సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించడానికి అనుమతి ఇప్పించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి నారాయణ,రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి,తొలిప్రేమ శ్రీనివాస్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కళాశాల వసతి గృహంలో వసతులు కల్పించండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఎస్సీ కళాశాల వసతి గృహంలో వసతులు కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డ్టార్ పడకంటి రమాదేవి, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్‌లు అన్నారు. జాతీయ ఎస్సీ మోర్చా ఆదేశాల మేరకు అంబేద్కర్ 132వ జయంతి వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో గల ఎస్సీ కళాశాల వసతి గృహంలో దళిత మోర్చా ఆధ్వర్యంలో వారు శనివారం రోజు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వసతి గృహంలో సరైన సదుపాయలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వసతులు కల్పించకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. కళాశాల ఆవరణలో పందులు, పాముల బెడద, మురికినీరు యథేచ్ఛగా పారడం, దోమల బెడద, హౌస్‌కీపింగ్ సరిగా లేకపోవడంతో అనేక సమస్యలతో విద్యార్థులు నరకయాతన పడుతున్నారన్నారు.



దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తాగునీటి కోసం మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేయాలని, వార్డెన్ ఎప్పుడు అందు బాటులో ఉంటాడో తెలియడం లేదని, రాష్ట్రంలో కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలను మరిచి అంబేద్కర్ విగ్రహంపై రాజకీయం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ప్రతీపేద విద్యార్థులందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగం, హాస్టల్లో ఆధునిక వసతులు కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు



మెడిసెమ్మరాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు, ఒడిసెల శ్రీనివాస్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, గంగా భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100పై గ్రామస్తులకు అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని దేగామ గ్రామంలో శనివారం మండల పోలీసు శాఖ ఆధ్వర్యంలో డయల్ 100పై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్సై బి.సురేందర్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, డయల్ 100, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వృద్ధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. మీరే కాకుండా చుట్టు పక్కల ఎవరికి ఆపద ఉన్న వెంటనే డయల్ 100కి సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ

# కార్యదర్శుల సమ్మె నోటీసు

**ఎంపీపీ మల్లికార్జున్‌కు సమ్మెనోటీసులు అందిస్తున్న జేపీఎస్‌లు**

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో సమ్మెకు దిగనున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోఎంపీపీ మల్లికార్జున్‌కు నిరవధిక సమ్మెకు సంబంధించిన నోటీసులు అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నోటీఫికేషన్ నెంబర్ 2560/సిపిఆర్అండ్ఆర్ఇ/బి2/2017 తేది 31-08-2018 ప్రకారం 12-4-2019 రోజున విధుల్లోకి చేరినట్లు తెలిపారు. నేటికి నాలుగేళ్ల గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీపీఎస్ఎఫ్ పిలుపు మేరకు ఈనెల 28 నుండి నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమను దృష్టికిలో ఉంచుకొని తమను రెగ్యూలరైజ్ చేస్తూ జీవోను విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు అందజేయాలని పలు డిమాండ్ చేశారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో జిల్లా కమిటీ తరపున జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షులు కె. కృష్ణ, జనరల్ సెక్రటరి బి.శ్రావన్‌కుమార్ గౌడ్, ట్రెజరర్ కె. ప్రదీప్ గౌడ్, పి.హరీష్, జి.రాజేశ్వరి, బి. మల్లేష్, జిల్లా నుండి రెండు వందలకు పైగా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈనెల 18న నిరుద్యోగ

# యువతకు జాబ్‌మేళా

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల ఉపాధి కార్యాలయం నందు ఈనెల 18వ తేదిన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత తమ బయోడెటా, విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో నిర్మల్ జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 18వ తేది ఉదయం 11 గంటలకు జరుగు జాబ్‌మేళాకు హాజరుకావాలని తెలిపారు. శుభగృహ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగానికి పదవ తరగతి, లేదా ఇంటర్ పాస్, ఫేయిల్ అయిన విద్యార్థులు అర్హులని, ఇందులో ఉద్యోగం పొందిన వారు నెలకు కంపెనీ రూ.15000 నుంచి 18000 వేల రూపాయలకు వేతనం ఇవ్వబడుతుందని అధికారి తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9494010807, 9182590222 లలో సంప్రదించాలని కోరారు.

# అకాల వర్షాల వల్ల రైతులకు ఇక్కట్లు

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలో పలు ప్రాంతాలలో అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందుల పాలవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ అకాల వర్షాల వల్ల మొక్కజొన్నలు వరిధాన్యాలు రోడ్లపై వేసి ఎన్నో ఇబ్బందులపాలవుతున్నారు. రైతులకు ఈ అకాల వర్షాల వల్ల కత్తిమీది సాములాగా ఈ ధాన్యాలను కాపాడుకోవడానికి ఒక పరీక్షలాగా రైతు పరిస్థితి మారిపోయింది. ప్రభుత్వం ఈ పరిస్థితులను చూసి మొక్కజొన్న, వరిధాన్యాలను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ఎంత తొందరగా ఈ ధాన్యాలను తీసుకుంటే రైతుల బతుకులు బాగుపడతాయని రైతులు ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. రైతుల పరిస్థితి అకాల వర్షాల వల్ల దీనస్థితిలో ఉంది. గత రెండు రోజులు నుంచి వాతావరణం అనుకూలించనందున రైతుల పరిస్థితి దారుణంగా మారిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పరిస్థితులను అర్థం చేసుకుని వరి మొక్కజొన్న ధాన్యాలను త్వరితగతిన కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## రంజాన్ పండుగని ముస్లింలందరూ

# సంతోషంగా జరుపుకోవాలి

**--ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ పండుగ సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వ లక్ష్యమని అందుకుగాను మతాలకు అతీతంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శనివారం లక్షెట్టిపేట మండలంలోని ముస్లింలకు లక్షెట్టిపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రంజాన్ తోఫాను ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ పూట పేద ముస్లింలు పాత బట్టలు ధరించవద్దనే మంచి సంకల్పంతో రంజాన్ తోఫాను అందిస్తుందన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ వంటి పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తున్నాయని వివరించారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ కాంతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సీఎం కేసీఆర్ ముస్లీముల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నారన్నారు. అనంతరం వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే ముస్లీం మైనారిటీలకు రూ.57లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మించనున్నట్లు వివరించారు. అంతేకాకుండా ముస్లీమ్‌లకు 33శాతం గృహలక్ష్మీ ఇండ్లలో కేటాయించాలని సభ ముఖంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సుమారు 270 మంది లబ్దిదారులకు రంజాన్ తోఫ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీమ్ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ సాహిద్ అలీ, డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, తహసీల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు సాయిని సుధాకర్, మెట్టు కళ్యాణి రాజు, సురేష్ నాయక్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, ఆర్ఐలు సంజీవ్, సమ్మక్క, మున్సిపల్ మేనేజర్ శ్రీహరి పాల్గొన్నారు.



## ఈ నెల 25న శ్రీరాంపూర్ జీయం

## ఆఫీస్ ఎదుట జరిగే ధర్నాను

# విజయవంతం చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త

కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికై యూనియన్, ఏఐటీయూసి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జియం ఆఫీస్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. శనివారం శ్రీరాంపూర్ ఓసీపీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటి ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బాజీ సైదా, సింగరేణికి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముస్కె సమ్మయ్యలు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సిఎంపిఎఫ్ లెక్కలు తెలియజేయడంలో మజమాన్యం, కాంట్రాక్టర్‌లు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, తక్షణమే కార్మికులకు సిఎంపిఎఫ్ లెక్కలు తెలియజేయాలన్నారు. ఆర్.ఎల్.సి సమక్షంలో కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల పై కార్మిక సంఘా లతో జరిగిన ఒప్పందాన్ని యాజమాన్యం వెంటనే అమలు చేయాలని, కోల్ ఇండియా మాదిరిగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, సింగరేణి ఆసు పత్రులలో కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్యం అందించాలని, సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దొడ్డిపట్ల రవిందర్, శ్రీరాంపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు



రాచర్ల చంద్రమోహన్, కార్యదర్శి వీరేశం, డివిజన్ నాయకులు ప్రభాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.